గోల్కొండ ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు

మెహిదీపట్నం, జూన్ 10 : నాణ్యమైన వైద్యం అందించడానికి గోల్కొండ ఏరియా ప్రభుత్వ దవాఖన డాక్టర్లు, సిబ్బంది కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. సోమవారం దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా, ఆర్ఎంఓ శ్రీనివాస్‌రావు, డాక్టర్ సంపత్ టోలిచౌకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ఆస్పత్రి సమస్యలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు.

నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోండి

నీటి, సీవరేజీ సమస్యలు లేకుండా జలమండలి అధికారులు చర్యలు తీసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. సోమవారం దారుస్సలాంలో జలమండలి డివిజన్-3 జీఎం మహేందర్, డీజీఎంలు, మేనేజర్లతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్వాన్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ప్రజలకు మంచి నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

- అబిడ్స్

కార్యకర్తలను బీఆర్ఎస్ కాపాడుకుంటుంది



ప్రవీణ్ పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



ప్రవీణ్ సంస్మరణ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

- పిల్లల చదువు బాధ్యత స్వీకరణతో పాటు రూ.3లక్షల ఆర్థిక సాయం
- ప్రవీణ్ సంస్మరణ సభలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, జూన్ 10 : అంబర్‌పేట డివిజన్ నరేంద్రనగర్‌కు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు రాగుల ప్రవీణ్ పటేల్ (42) గత నెల 27న గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం అంబర్‌పేట ఎస్వీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ప్రవీణ్ సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ .. ప్రవీణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రవీణ్ ఆకస్మిక మరణం బీఆర్ఎస్‌కు తీరని లోటని అన్నారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఇక నుంచి ప్రవీణ్ ముగ్గురు పిల్లలను తన పిల్లల్లాగే చూసుకుంటూ వారి చదువు బాధ్యత తీసుకోవడంతో పాటు ప్రవీణ్ కూతురు పేరుపై రూ.3లక్షలు ఫిక్స్ డిపాజిట్ చేశామని ఎమ్మెల్యే తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల సుధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ పులి జగన్ పాల్గొన్నారు.

శంకర్‌యాదవ్ భౌతిక కాయానికి శ్రద్ధాంజలి

అంబర్‌పేట, జూన్ 10: మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సోదరుడు, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ తలసాని శంకర్‌యాదవ్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తలసాని ఇంటికి వెళ్లి శంకర్‌యాదవ్ భౌతిక కాయం వద్ద పూలగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి తన సంతాపాన్ని తెలియజేశారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

చిక్కడపల్లి, జూన్ 10 : బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన నియోకర్సర్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నియోకర్సర్ అడ్మిన్ మేనేజర్ పి.రాణాప్రతాప్ తెలిపారు. కంప్యూటర్ బేసిక్స్, ఇంగ్లిష్, తెలుగు టైపింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు 95154 28749లో సంప్రదించవచ్చునని తెలిపారు.

పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు

శ్రీనివాస్‌గుప్తాను సన్మానిస్తున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ

చిక్కడపల్లి, జూన్ 10 : పార్టీ కోసం పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ అన్నారు. సోమవారం గాంధీనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రం శ్రీనివాస్ గుప్తాను సన్మానించారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు శ్యామ్‌యాదవ్, నాయకులు శ్రీకాంత్, జీవై గిరి, రవిశంకర్‌గుప్తా, బి.కిరణ్, ఎంబి. కృష్ణ, కుమారస్వామి, రచ్చ నరేశ్, సాయి చాణిక్యరెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమానికి బీఆర్ఎస్ అండ

కార్యకర్తల సంక్షేమానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ మసియుల్లాఖాన్, బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎంకే బద్రుద్దీన్ అన్నారు. అహ్మద్‌నగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జకియుల్లాఖాన్ ఇటీవల మృతి చెందడంతో మసియుల్లాఖాన్ తన సొంత డబ్బులు లక్ష రూపాయలను జకియుల్లాఖాన్ కుమారునికి ఆయన నివాసంలో అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాసిత్ పాల్గొన్నారు.

- అబిడ్స్

అలరించిన అన్నమాచార్య సంకీర్తనలు

రవీంద్రభారతి, జూన్10 : అన్నమాచార్య 616 జయంతి వేడుకలను పురస్కరించుకొని సరసిజ థియేటర్, లేఖిని రచయితల వేదిక ఆధ్వర్యంలో అన్నమాచార్య సంకీర్తనల కార్యక్రమం సోమవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ సంచాలకులు డా.మామిడి హరికృష్ణ, రసమయి సంస్థల అధ్యక్షుడు ఎం.కె. రాము పాల్గొని అన్నమాచార్య చిత్ర పటానికి నివాళులర్పించి, కళాకారులకు అవార్డులను బహూకరించారు. హేమాముక్తేశ్వరావు, వారి శిష్య బృందం అన్నమాచార్య కీర్తనలు ఆలపించగా, డాక్టర్ శశికళ వ్యాఖ్యానం చేశారు. కార్యక్రమంలో సరసిజ వ్యవస్థాపక అధ్యక్షురాలు అత్తలూరి విజయలక్ష్మి, జొన్నవిత్తుల సాయిమాధురి, ధనలక్ష్మి, అల్లూరి గౌరీలక్ష్మి, నండూరి నాగమణి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలను పాటించాలి

అబిడ్స్, జూన్ 10 : ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రమాదాలను నివారించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసీపీ జి. శంకర్‌రాజు ఉద్యోగులకు సూచించారు. అబిడ్స్‌లోని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ శంకర్‌రాజు మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రయాణాలలో ప్రమాదాలు పొంచి ఉంటాయని, వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. ముఖ్యంగా రోడ్డు పాడవడం, నీటితో నిండి పోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలుంటాయని తెలిపారు. అంతే కాకుండా రహదారులపై మ్యాన్‌హోల్‌లు తెరిచి ఉంటాయని వేగంగా వాహనాలను నడిపితే అందులో పడే ప్రమాదముందన్నారు. ముందు వెళ్లే వాహనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు ఎం. శ్రీనివాస్, పద్మాకర్‌రావు, పాండురంగరాజు, బేగంపేట టీటీఐ ఎస్ఐ ఆర్. పాండురాజు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ఫైనాన్సియల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్న బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్‌రాజు

అభినందనలు

కేంద్ర క్యాబినెట్ మంత్రిగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేసిన సికింద్రాబాద్ ఎంపీ జి. కిషన్‌రెడ్డిని బీజేవైఎం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.యశ్వంత్ సోమవారం ఢిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బొకే ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

- అంబర్‌పేట

కేంద్ర మంత్రిగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేసిన జి.కిషన్‌రెడ్డిని కాచిగూడ పార్టీ సీనియర్ నాయకుడు ఎక్కాల కన్నా ఢిల్లీలో కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఎక్కాల నందు, శ్రీనివాస్, నరహరి, శ్యాంరాజ్, ముఖేశ్‌గౌడ్ లు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

- కాచిగూడ

కేంద్ర సహాయమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌ను నల్లకుంట డివిజన్ మాజీ కార్పొరేటర్ వనం రమేశ్ సోమవారం ఢిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బొకే ఇచ్చి అభినందనలు చెప్పారు.

– అంబర్‌పేట

సన్మానం..

ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామని ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. సోమవారం గోల్కొండకు చెందిన ఎంఐఎం ముఖ్యనాయకులు కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్‌తో కలిసి ఐదోసారి ఎంపీగా ఎన్నికైన అసదుద్దీన్ ఒవైసీని సన్మానించారు.

- మెహిదీపట్నం

మురుగునీటి ప్రవాహానికి అడ్డుకట్ట

గుడిమల్కాపూర్ డివిజన్‌లోని భోజగుట్టలో మురుగునీటి ప్రవాహానికి జలమండలి అధికారులు అడ్డుకట్ట వేశారు. నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ ఆదేశాలతో సోమవారం సీవరేజీ పైపులైన్ల మరమ్మతులు పూర్తి చేసి సమస్యను పరిష్కరించారు.

- మెహిదీపట్నం

ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు

అబిడ్స్, జూన్ 10 : నాంపల్లి యూసుఫియన్ దర్గాలో జరుగనున్న ఉర్సు ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్ అలీ అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకుడు జాఫర్‌ఖాన్ ఉన్నారు.

జాబ్ మేళా విజయవంతం

డెక్కన్ బ్లాస్టర్స్ చైర్మన్ మన్నన్‌ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం మెజా జాబ్ ఫెయిర్-2024 విజయవంతమైంది. ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నాంపల్లి రెడ్‌రోజ్ ఫంక్షన్ హాల్‌లో మేళా నిర్వహించారు. 70 కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు 200కు పైగా విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించి అర్హులకు ఆఫర్ లెటర్లను అందజేశారు. టెక్ వెబ్ ల్యాబ్స్ సహకారంతో జాబ్ ఫెయిర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

- అబిడ్స్

కీసరగుట్టలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం

కీసర: కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వరస్వామికి గర్భాలయంలో సోమవారం వేదపండితులు మహన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసినట్లు ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు.

వాయిస్ కంట్రోలర్ కార్ యూజింగ్ ఆర్డినో ఇన్నోవేషన్ గురించి ప్రిన్సిపాల్‌కు వివరిస్తున్న సహాయ శిక్షణాధికారి శీలావాణి, విద్యార్థులు

హాస్టల్‌రూమ్‌లో ఇన్నోవేషన్ గురించి ప్రిన్సిపాల్‌కు వివరిస్తున్న సహాయ శిక్షణాధికారి శ్రావణ్ స్వరూప్, విద్యార్థులు

ఇన్నోవేషన్లకు ప్రోత్సాహం

సుల్తాన్‌బజార్, జూన్ 10. ప్రభుత్వ ఐటీ ఐల విద్యార్థులకు ఆయా ట్రేడ్‌లలో విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఇన్నోవేషన్లకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ సనత్‌నగర్ ప్రిన్సిపాల్ బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం విజయనగర్‌కాలనీ మల్లేపల్లి ఐటీఐ క్యాంపస్ ఆవరణలో ఉన్న సనత్‌నగర్ ప్రభుత్వ ఐటీఐలో ఎలక్ట్రానిక్, ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లలో మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రూపొందించిన ఇన్నోవేషన్లను ఆయన తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వాయిస్ కంట్రోల్ రోబోట్ కార్ యూజింగ్ ఆర్డినో, ఆర్డినో బోర్డు, మోటార్ షీల్డ్, బ్యాటరీలు, బ్లూటూత్ సెన్సార్, టూ మోటార్ విత్ వీల్‌లను సహాయ శిక్షణాధికారి శీలవాణి నేతృత్వంలో సుమారు 5 మంది విద్యార్థులు రూపొందించినట్లు తెలిపారు. ఈ రోబోట్ ఆర్డినో మొబైల్‌లో వాయిస్‌తో ఎలా చెబితే అలా వెళ్తుందని అన్నారు. అంతేగాక సహాయ శిక్షణాధికారి శ్రావణ్ స్వరూప్ నేతృత్వంలో విద్యార్థులు హాస్టల్ రూమ్‌లో విద్యుత్ బల్బుల వినియోగంపై ఇన్నోవేషన్ రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

నేషనల్ డాక్టర్స్ క్రికెట్ లీగ్ చాంప్ రన్నరప్‌గా..

హైదరాబాద్, నమస్తే తెలంగాణ, ఆట ప్రతినిధి జూన్ 10 : నేషనల్ డాక్టర్స్ క్రికెట్ లీగ్ చాంపియన్‌షిప్ రన్నరప్ టైటిల్‌ను హైదరాబాద్ సూపర్ కింగ్స్‌గా హాస్పిటల్స్ జట్టు నిలిచింది. ముంబై క్రికెట్ స్పార్టాన్స్ హాస్పిటల్స్ జట్టు టైటిల్‌ను దక్కించుకుంది. సోమవారం రాజేంద్రనగర్‌లోని విజయ్ ఆనంద్ క్రికెట్ మైదానంలో మైటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నంద పాండే ఆధ్వర్యంలో జరిగిన ఫైనల్స్‌లో ముంబై హాస్పిటల్స్ జట్టు ఐదు వికెట్ల తేడాతో హైదరాబాద్ హాస్పిటల్స్ జట్టు పై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ హాస్పిటల్స్ జట్టు 143 పరుగులు చేసింది. ముంబై హాస్పిటల్స్ జట్టు ఐదు వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది. విజేతలకు నేషనల్ డాక్టర్స్ క్రికెట్ లీగ్ చాంపియన్‌షిప్‌ను ఫారెస్ట్ నేషన్ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శరత్ నలమోతు, మైటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నంద పాండే, కో డైరెక్టర్ నిఖిల్ సంపత్, ఇంతియాజ్ బేగ్ తదితరులు ట్రోఫీని అందజేశారు.

ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ అథ్లెటిక్స్ చాంప్‌కు శ్రీకారం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ, ఆట ప్రతినిధి జూన్ 10: ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్-2024 ఎఫిషియెన్సీ స్కిల్ రన్‌ను ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.వరప్రసాద్, ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేశ్ కుమార్ ప్రారంభించారు. పురుషుల విభాగం 100, 800 మీటర్ల పరుగులతో పాటు షాట్‌పుట్, లాంగ్ జంప్ నిర్వహించారు. అనంతరం నైపుణ్య పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జే ప్రభాకర్, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి మనోవర్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాటినం జూబ్లీ వేడుకలకు పొన్నంకు ఆహ్వానం

ఐఎన్‌టీయూసీ ప్లాటినంజూబ్లీ ఉత్సవాలకు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆహ్వానిస్తున్న ఆదిల్ షరీఫ్ తదితరులు

అబిడ్స్, జూన్ 10 : జీహెచ్ఎంసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ అన్నారు. జూన్ 26వ తేదీన జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ఐఎన్‌టీయూసీ ప్లాటినం జూబ్లీ వేడుకలకు హాజరు కావాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌రావును ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు. అనంతరం ఆదిల్ షరీఫ్ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులకు అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనక్ ప్రసాద్, ఆర్‌డీ చంద్రశేఖర్, విజయ్ కుమార్‌యాదవ్, కె. శివకుమార్, యాదగిరి, జయప్రకాశ్, ఖాజాపాష, మహేశ్, లవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెట్లకొమ్మలు కొట్టి.. తొలగించడం మరిచారు

ఉప్పల్ : విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నాయన్న కారణంతో చెట్ల కొమ్మలను కొట్టిన విద్యుత్ అధికారులు వాటిని అక్కడి నుంచి తొలగించడం మరిచిపోయారు. దీంతో కాలనీలోని రోడ్లను ఆక్రమిస్తూ, వర్షాల నేపథ్యంలో రోడ్లపైకి చేరుతున్నాయి. కాలనీలోని వాహనదారులు, పాదచారులకు ఇబ్బందిగా మారింది. కొన్ని చోట్ల పుట్‌పాత్‌లపై కొమ్మలను వేయడంతో నడవడానికి వీలులేకుండా తయారైంది. సరస్వతికాలనీ, శ్రీరమణకాలనీ, సాయిచిత్రనగర్ ప్రాంతాల్లో చెట్ల కొమ్మలను తొలగించకపోవడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సంబురాలు

ప్రధానిగా మోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేయడంతో నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్ డివిజన్‌లో బీజేపీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. గుడిమల్కాపూర్ మండులగూడలో డివిజన్ అధ్యక్షుడు చెన్నబత్తి ముఖేష్‌కుమార్, నాయకుడు ధీరజ్, తదితరులు పటాకులు కాల్చి, స్వీట్లు తినిపించుకుని సంబురాలు జరుపుకున్నారు.

- మెహిదీపట్నం

చర్లెట్ ఇండియా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అమెరికాలో సాంస్కృతిక రంగ వజ్రోత్సవం జరిగింది. చర్లెట్ ఇండియా అసోసియేషన్ వ్యవస్థాపకుడు, అల్బీనియ మాజీ కౌన్సిలర్ కొమ్మారెడి గుణ, కొమ్మారెడ్డి శ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొని వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజుకు స్వర్ణ కంకణాన్ని బహూకరించి, సాంస్కృతిక సేవా సామ్రాట్ బిరుదుతో సత్కరించారు.

- ముషీరాబాద్

ఏపీ ఎన్నికల్లో పీ గన్నవరం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన గిడ్డి సత్యనారాయణను సుందరయ్య పార్కు వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో పార్కు వాకర్ కావడంతో సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ వాకర్ కాసాని ఆనంద్, హౌజ్‌ఫెడ్ డైరెక్టర్ అయిలినేని కిషన్‌రావు, క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వివేక్, వెంకట్ స్వామిగౌడ్, దామోదర్‌రెడ్డి, రాయపాటి రవి, సి.హెచ్. రంగయ్య, ప్రకాశ్ పాల్గొన్నారు.

- చిక్కడపల్లి